మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం | 27 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 10

మావోయిస్టుల ఘాతుకం

మందుపాతర పేల్చిన ఘటనలో 10 మంది జవాన్లు మృతి

ఖమ్మం/దంతెవాడ, ఏప్రిల్ 26(మనం బ్యూరో) : ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ జిల్లాలో బుధవారం మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. మాటువేసి మందుపాతర పేల్చి 10 మంది జవాన్లను బలి తీసుకునానరు. మరికొంతమంది జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో జవాన్లు ప్రయాణిస్తున్న మినీ బస్సు డ్రైవరూ మృతిచెందాడు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బుధవారం ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వారు అద్దెకు తెచ్చిన మినీ బస్సులో తిరుగు పయనమయ్యారు. వారిపై దాడి చేసేందుకు అరన్‌పూర్-సమేలీ మధ్యలో ప్రధాన రహదారికి సమీపంలో పెద్దెత్తున మావోయిస్టులు మాటు వేశారు. భద్రతా బలగాలు అక్కడకి చేరుకోగానే రోడ్డు మధ్యలో అమర్చిన ఐఈడి బాంబులను పేల్చారు. ఈ పేలుడు దాటికి మినీ బస్సు తునాతునకలైంది. రోడ్డుపై పది అడుగుల లోతు గొయ్యి పడింది. మరికొందరికి తీవ్ర గాయాలవడంతో రాయ్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వారిలో హెడ్ కానిస్టేబుళ్లు జోగా సోడి(45), మున్నా రామ్ కడతి(50), సంతోష్ తామి(47), కానిస్టేబుళ్లు దుల్గా మాండవి(35), లక్మూ మర్కం(33), జోగా కవాసీ(42), హరిరామ్ మాండవి(31), సైనికులు రాజ్ రామ్ కర్తమ్(29), జయరాం పొడియం(31), జగదీష్ కవాసీ(37), డ్రైవర్ దనిరాం యాదవ్(43) ఉన్నారు.

రోజులు కాదు... సంవత్సరాలు గడిచినా

కేసీఆర్ హామీలు అమలు కావు

- ముదిగొండ మండలంలో పర్యటించిన పొంగులేటి
- మేడేపల్లి గ్రామంలో వరి, మామిడి, మొక్కజొన్న పంటల పరిశీలన
- నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్

ముదిగొండ, ఏప్రిల్ 25(మనం న్యూస్): రోజులు... వారాలు... నెలలు కాదు... సంవత్సరాలు గడిచినా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కావని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు. ముదిగొండ మండల పర్యటనలో భాగంగా మేడేపల్లి గ్రామంలోని వరి, మామిడి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండలంలో సీఎం కేసీఆర్ పర్యటించినప్పుడు గంటల వ్యవధిలో రైతులకు ఇస్తానన్న నష్టపరిహారం 45 రోజులు గడిచినా నేటికీ అందలేదన్నారు. సంవత్సరాలు గడిచినా ఆయన హామీలు అమలు కావని కేసీఆర్ ను విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రైతుల ఉసురు తప్పకుండా సీఎంకు, ఆయన ప్రభుత్వానికి తగులుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ డిమాండ్లను పరిష్కారించాలని గత పదిరోజులుగా గ్రామదీపికలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. మాదాపురం, యడవల్లి గ్రామాల్లోనూ పొంగులేటి పర్యటించి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డాక్టర్ కోటా రాంబాబు, దేవరపల్లి అనంతరెడ్డి, బత్తుల వెంకట్రావు, చావగాని వెంకన్న ప్రసాద్, జూలకంటి సంజీవరెడ్డి, వట్టికూటి సైదులు గౌడ్, కందుల రంగారావు, వాకా వెంకటేశ్వర రెడ్డి, ఏలూరి హనుమంతరావు, జూలకంటి వెంకట రెడ్డి, మోర్తాల నాగార్జున రెడ్డి, దేవరపల్లి రాఘవ రెడ్డి, మీగడ శ్రీనివాస యాదవ్, వాకదాని కన్నయ్య, లింగా రెడ్డి, సోమా అంకిరెడ్డి, కొండా రామారావు, సతీష్, నెల్లూరి భద్రయ్య, పొంగులేటి యూత్ నాయకులు, పొంగులేటి జన సైనికులు అధిక సంఖ్యలో ఉన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పాటిల్ వసంత్ బాధ్యతల స్వీకరణ

వివరాలు 5లో..

వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం

- సమగ్రంగా సర్వే చేపట్టి పంట నష్టం వివరాలు నమోదు చేయాలి
- వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ గౌతమ్
- ముదిగొండ మండలంలో పంటలను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ 26 (మనం బ్యూరో) : అకాల వర్షం, వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు నష్టపరిహారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, ముదిగొండ మండలం మేడపల్లి, ముదిగొండ గ్రామాల్లో అకాల వర్షం, వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పొలాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంట దెబ్బతిన్న విధానం, ఇప్పటివరకు ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత మేర నష్టపోయింది తదితర వివరాలను రైతుల వద్ద నుంచి తెలుసుకున్నారు. పొలాల్లో దెబ్బతిన్న పంటను పరిశీలించారు. రైతులు, కౌలు రైతులు అయిన పంట సాగులో ఉన్న ప్రతి రైతుకు నేరుగా నష్టపరిహారం అందజేస్తామని ఆయన తెలిపారు. పంట నష్టం వివరాల నమోదుకు పాస్ బుక్ అవసరం లేదని, సర్వే నెంబరు, సాగు రైతు బ్యాంకు పాస్ పుస్తకం కావాలని ఆయన తెలిపారు. తమ పంటలు చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వానకు పంట నేలమట్టం అయిందని పూర్తిస్థాయిలో నష్టపోయామని తమను ఆదుకోవాలని రైతులు కలెక్టర్ కు ఆవేదనను వెళ్లబుచ్చారు. సమగ్రంగా సర్వే చేపట్టి పంట నష్టం వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. వ్యవసాయ అధికారులు సర్వే చేపట్టి, ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్ట నివేదికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, ముదిగొండ మండల తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారిణి రాధ, వ్యవసాయ విస్తరణ అధికారిణి మౌనిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు గౌరవప్రదంగా ఉండాలి

– ఐక్యంగా బీజేపీని ఓడిద్దాం – సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, ఏప్రిల్ 26 (మనం బ్యూరో) :

కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి మతోన్మాద రాజకీయాలు చేస్తూ దేశంలో శాంతియుతంగా, సామరస్యంగా వున్న ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, మత ఘర్షణలు సృష్టిస్తూ దేశ సమైక్యతకు భంగం కల్పిస్తూ రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టాలని అడ్డగోలు దారులు తొక్కుతూ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న బిజెపి ని ఓడిరచేందుకు వామపక్ష, లౌకిక శక్తులు ఐక్యంగా పోరాడాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ సీట్ల సర్దుబాటు గౌరవప్రదంగా వుంటూ ఐక్యతతో బిజెపి కుట్రలను తిప్పికొట్టే విధంగా పనిచేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.విక్రం అధ్యతన జరిగిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన బిజెపి ఏ ఒక్క వాగ్దానం అమలు చేయకుండా కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు యిస్తామని చెప్పి, యింత వరకు అమలు చేయకుండా నిరుద్యోగులకు మొండిచేయి చూపించిందని విమర్శించారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా మరింతగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటే విధంగా ధరలు పెంచారని అన్నారు. దీని కారణంగా ప్రజల జీవన పరిస్థితులు దుర్భరమవుతున్నాయి. మరోవైపు రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, రాష్ట్రాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయకుండా గవర్నర్ ద్వారా బిల్లు పాసు కాకుండా అడ్డుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి బిజెపి రావాలని అనేక తప్పుడు మార్గాల ద్వారా బిజెపి ప్రయత్నిస్తుందని తెలిపారు. ఇలాంటి సమయంలో బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తుల ఐక్యత చాలా అవసరమని అన్నారు. మత సామరస్యానికి వేదికగా వున్న తెలంగాణ రాష్ట్రంలో పోరాటాలకు స్ఫూర్తిగా వున్న తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చోటివ్వకుండా రాబోయే ఎన్నికల్లో బిజెపిని చిత్తు చిత్తుగా ఓడిరచి గుణపాఠం నేర్పాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకోసం సిపిఎం పార్టీ వామపక్ష పార్టీలు యిప్పటికే జిల్లాలో కృషి చేస్తున్నాయని తెలిపారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలు బిఆర్ఎస్ పార్టీతో సమగ్రంగా చర్చించి సీట్ల సర్దుబాటు ఉంటుందని నున్నా తెలిపారు. సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీలు చర్చలు చేసి పార్టీ బలమైన అసెంబ్లీ నియోజకవర్గాలు పోటీచేస్తామని సర్దుబాటులో ఏ పార్టీ ఎక్కడ నుండి పోటీ చేసినా, ఐక్యంగా ముందుకు పోతామని నున్నా తెలిపారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ శక్తులకు ఖమ్మం జిల్లాలో తగిన గుణపాఠం జిల్లా ప్రజలు చెబుతారని నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఎం.ఎ.జబ్బార్, దొంగల తిరుపతిరావు నాయకులు ఎస్.కె.వి.ఎ. మీరా, పార్టీ మండల కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

– పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

చర్ల, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :

చర్ల మండలంలో బెల్ట్ షాపు ద్వారా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి .ఒక బాటిల్ కి 30 నుంచి 60 రూపాయల అధిక మొత్తం వసూలు చేస్తున్నట్టు కొనుగోలుదారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈమధ్య అమ్మకాల్లో గుడి , బడి, బస్టాండ్ ఆవరణలో అమ్ముతున్నారు .చర్ల లో మూడు షాపులు ఉన్నప్పటికీ, సరైన మద్యం ఒక్క షాపులో కూడా ఇవ్వకపోవడం స్టాక్ లేదంట మద్యం షాపుల్లో లేని స్టాకు బెల్ట్ షాపులో ఎలా దొరుకుతుందంటూ మూడు షాపులు సిండికేట్ అయి బెల్ట్ షాపులు వాళ్లకి 30 రూపాయలు అధిక ధరకు అమ్ముతున్నారు. వారు అక్కడి నుంచి మరో 30 రూపాయలకు అధికంగా అమ్ముతున్నారని కొనుగోలుదారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అధిక ధరలు వల్ల మద్యం ప్రియులు నాటు సారాయి అలవాటు పడుతున్నారని స్థానికులు విమర్శలు చేస్తున్నారు. మద్యం అధికమ్మకాలను బెల్ట్ షాపులను స్థానిక అధికారులు ,ఎక్సేంజ్ అధికారులు కానీ అటుపక్క వెళ్లకుండా పట్టించుకోకుండా చూస్తున్నారు. ఇకనైనా ఎమ్మార్పీ రేట్లకే మద్యం అమ్మేటట్లుగా ఎక్స్ఛేంజ్ అధికారులు చేయాలని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు .

వీఏవోలకు మద్దతుగా ప్రకటించిన జనసేన పార్టీ

దమ్మపేట, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గత కొన్ని రోజులుగా నిరసన దీక్ష చేపట్టిన విఏవోలు మద్దతుగా దమ్మపేట మండల జనసేన పార్టీ సంఘీభావం తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన కోరికలను సత్వరమే ప్రభుత్వం తీర్చాలని అలాగే వీ ఏ ఓ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని జాబు కార్డులు ఇవ్వాలని కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు యార్ల గడ్డ శ్రీనివాసరావు మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహమాన్ ఉపాధ్యక్షులు చందు రంజిత్ జగన్ సతీష్ నాగేంద్ర బాబు నాయుడు మహేష్ జనసేన సైనికులు తదితరులు పాల్గొన్నారు

CITU
IKPVOA

పువ్వాడ నాగేశ్వరరావును పరామర్శించిన తమ్మినేని, పోతినేని

ఖమ్మం, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం హైదరాబాద్ లోని రవాణా శాఖ మంత్రి నివాసంలో విశ్రాంతి పొందుతున్న సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావుని బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శాసన సభ్యులుగా, సిపిఐ జాతీయ నాయకులుగా ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిస్థితులపైన తమ్మినేనిని అడిగి తెలుసుకున్నారు. తిరిగి పూర్తి ఆరోగ్యంతో మళ్ళీ రాజకీయాలను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. పువ్వాడ ఆరోగ్యం కుదుట పడడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రస్తుత రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిణామాలు, వామపక్షాల ఐక్యత మరియు ఇతర రాజకీయ అంశాలపై ఆయనతో చర్చించారు. పువ్వాడ ప్రస్తుత సమయంలో వామపక్షాల ఐక్యత ఎంతో అవసరం అని ఆయన ఆకాంక్షించారు. వారి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ శ్రీనివాసరావు

తల్లాడ, ఏప్రిల్ 26 (మనం న్యూస్): తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గురువారం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు అన్నారుగూడెంలో ఇప్పటికీ 90 శాతం పైగా సిసి రోడ్ల నిర్మాణం పూర్తయిందని మిగిలిన రోడ్లు త్వరలోనే పూర్తి అవుతాయని ఆయన అన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి పథంలో నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, అంతేకాకుండా రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని స్వయాన ముఖ్యమంత్రే సంబోధించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారుఈ కార్యక్రమంల ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,కోవెల కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, దొడ్డ చిన్న శ్రీనివాసరావు మారెళ్ళ దేవేందర్,ఇష్ణపల్లి పిచ్చయ్య,గొడ్ల ప్రభాకర్ రావు,అర్జున్ ఎంకటి, ఇస్నపల్లి పెద్ద వెంకటి,గొడ్ల కృష్ణయ్య,సీతారాములు యేసురత్నం,సునీల్ సుధాకర్ వెంకటరత్నం గ్రామానికి చెందిన కార్యకర్తలు₹ తదితరులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ దంపతులు

మధిర, ఏప్రిల్ 26 (మనం న్యూస్):

మున్సిపాలిటీ పరిధి మడుపల్లి శ్రీ రాజరాజ నరేంద్ర స్వామి వారి దేవాలయంలో వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో స్వామి వారి కృప కోసం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వసంత రాణి దంపతులు పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీ ఓంకార్, మేడికొండ కళ్యాణి కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

మనం

రిజర్వేషన్లు రద్దు చేస్తాననడం సరికాదు

– టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్

కల్లూరు, ఏప్రిల్ 26 (మనం న్యూస్): దేశంలో అణగారిన కులాలను ఆర్థిక అభివృద్ధి దిశగా నడిపించేందుకు భారత రాజ్యాంగం ఒక క్రమబద్ధమైన రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని అటువంటి రాజ్యాంగంలో రిజర్వేషన్లను రద్దు చేస్తామని బిజెపి హోం మంత్రి అమిత్ షా మాట్లాడటం భారతదేశ ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంబాని చంద్రశేఖర్ మండలంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అనేక మతాల సమ్మేళనమని, అన్ని కులాల సాంప్రదాయాలను, ఆచారాలను గౌరవిస్తున్న లౌకికవాద దేశమని అన్నారు. స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో దేశంలో అప్పటి కులాల ప్రాతిపదికన రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరచబడినవని, స్వతంత్రం కంటే ముందే మన దేశంలో మైనార్టీలు ఉంటున్నారని స్వతంత్ర ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరులు ఉన్నారని అన్నారు. మైనార్టీలకు దేశంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు జనాభ ప్రాతిపదికన వారికి చెందవలసిన వాట వారికి చెందాలని, గత ప్రభుత్వాలు అమలు చేసుకుంటూ వస్తు వారి ఆత్మ గౌరవాన్ని నిలబడేలా ప్రభుత్వాలు పనిచేస్తుంటే బిజెపి ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లను రద్దు చేస్తాననడం దురదృష్టకరమని అన్నారు. 75 ఏళ్లలో పెరిగిన కుల గణాంకాల ఆధారంగా జనాభా నిష్పత్తి పెరిగిందని, జనాభా ప్రాతిపదికన అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లను పెంచాల్సిన ప్రభుత్వం రిజర్వేషన్లు రద్దు చేస్తాననడం మైనార్టీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమేనని అన్నారు. మతతత్వాన్ని రెచ్చగొట్టి దేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని అవమానపరుస్తున్నారని అన్నారు. సమాజంలో ఆర్థిక సమాజాభివృద్ధి, సమానత్వం జరగాలంటే రిజర్వేషన్లు ఖచ్చితంగా అవసరమని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరిచే ప్రయత్నం చేస్తే సహించేది లేదని దేశ ప్రజలందరూ జరుగుతున్న విధానాలను గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సమానత్వం, సమసమాజ నిర్మాణం కోసం పని చేసిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజాపాలన కొనసాగిస్తే ప్రస్తుత ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలతో విసుకెత్తిన ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి , ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ కొండూరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోజు రోజుకీ గ్రీన్ భద్రాద్రి – కల్పవృక్షంకు పెరుగుతున్న ఆదరణ

భద్రాచలం, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :
గ్రీన్ భద్రాద్రి భద్రాచలం వారు వినూత్నంగా చేపట్టిన గ్రీన్ భద్రాద్రి – కల్పవృక్షం అనే కార్యక్రమం ప్రదానోదేశ్యం మన ఇండ్లలో ఉపయోగపడే, మనం ఉపయోగించకుండా పక్కన ఉంచిన వస్తువులు గ్రీన్ భద్రాద్రి – కల్పవృక్షం స్టాల్ నందు అందిచితే నిరుపేదలకు ఈ యొక్క స్టాల్ నుండి అందించటం జరుగుతుంది. దీనికి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుంది. ఇందులో భాగంగా గ్రీన్ భద్రాద్రి గౌరవాధ్యక్షులు పర్యావరణ ప్రేమికులు బోగాల శ్రీనివాస రెడ్డి ఈ స్టాల్ నందు తన దుస్తులు 25 జతలు చక్కగా ఉతికించి , ఇస్త్రీ చేపించి కొత్త వస్త్రాల లాగా తీసుకొచ్చి గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, గౌరవాధ్యక్షులు డా. గోళ్ళ భూపతి రావు ,కోశాధికారి శ్రీరంంగం సంపత్ , గాంధిరెడ్డి లకు అందించటం జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి తరుపున వారికి ధన్యవాదాలు తెలియజేయటం జరిగింది.

మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

మధిర, ఏప్రిల్ 26 (మనం న్యూస్):
మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమంలో మైలవరపు జోషిత్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నకు తల్లిదండ్రులు మైలవరపు పుల్లారావు, లక్ష్మి సుజాత ఆర్థిక సహకారం అందించారు. మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు మాట్లాడుతు దోర్నాల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం అనాథలకు పేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి ఒక్కరు పుట్టినరోజు పెళ్లి రోజు సందర్భంగా అనాధాశ్రమంలో పేదలకు అన్నదానం చేయాలని, అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇరుకుళ్ళ లక్ష్మినరసింహారావు, కోమటిడి శ్రీనివాసరావు, దాచేపల్లి ముత్యాలు, షేక్ జహంగీర్, వందనపు శ్రీనివాసరావు, దొడ్డ శ్రీనివాసరావు, వంగవీటి రాజశేఖర్, దాచేపల్లి రాము, వేల్పుల పవన్ కళ్యాణ్, దోర్నాల రామకృష్ణ, దోర్నాల జ్యోతి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట(మండలం), నాగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తదనంతరం

నాగుపల్లి(గ్రామం) పొలగనీ నాగేశ్వరరావు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఈరోజు వారి నివాసానికి వెల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జరిగిందిఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ భాస్కర్ రావు, దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్, కందిమళ్ళ లక్ష్మి నారాయణ,సర్వేశ్వరరావు,మాధవ చారి,శ్రీను,కృష్ణ రావు,వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనగా మేడేను జరుపుదాం

– వాడ వాడల ఎర్రజెండాను ఎగుర వేద్దాం

– మేడే సన్నాహక సమావేశంలో ఆకోజు సునీల్ కుమార్

భద్రాచలం, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : రాబోయే మేడే ను కార్మికవర్గం .ప్రజలు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక .కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున మేడే జరపాలని సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునిల్ కుమార్ అన్నారు..బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన మేడే సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం 44 చట్టలుగా ఉన్న కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులకు కాలరాస్తున్న విధానాలను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం నిరసిస్తూ మేడే జరుగుతుంది అని అన్నారు.భద్రాచలం పట్టణంలో వాడ వాడ ల ఎర్ర జెండా లు ఎగురవేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు బల్లా సాయి కుమార్. మారెడ్డి శివాజీ, నాయుడు.సింగు కోటి.లంకపల్లి విశ్వనాద్. గడ్డం నాగమ్మ. అందుర్తి వెంకట్రావు. అయినలా రామకృష్ణ. శివ రాంకి.తిరుపతి .వింజం సాయి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ ప్రమీల

తల్లాడ, ఏప్రిల్ 26 (మనం న్యూస్):తల్లాడ మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, మద్దతు ధరకు ఈ కేంద్రాల్లోనే రైతులు విక్రయించుకోవాలని సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో ఈ కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దళారులకు అమ్మకుండా మంచి గిట్టుబాటు ధరకు ప్రభుత్వ కేంద్రాల్లోనే అమ్మకాలు జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, గ్రామ రైతు సమన్వయకర్త చాగర్లమూడి కృష్ణారావు, ఏఈఓ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి కేటూరి నరసింహారావు, సూరంపల్లి రామారావు, నాయుడు అప్పారావు, శీలం మురళీ కృష్ణారెడ్డి, నాయుడు కుటుంబరావు, యువజన నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, సైదిరెడ్డి, చాగర్లమూడి సాంబయ్య, రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ విద్యాలయ పురస్కార్‌కు హార్వెస్ట్ ఎంపిక

ఖమ్మం టౌన్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : దేశ వ్యాప్తంగా కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలల్లో పారిశుధ్య, మౌళిక సదుపాయాలపై ఏర్పాటు చేసిన స్వచ్ఛ్ విద్యాలయ పురస్కార్‌కు ఖమ్మం జిల్లా నుండి హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ఎంపికైనట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఈఓ ఇ. సోమశేఖర శర్మ చేతుల మీదుగా హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడ్డిలు అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖకు, జిల్లా విద్యాశాఖకు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పాటిల్ వసంత్ బాధ్యతల స్వీకరణ

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26 (మనం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన ప్రధాన న్యాయమూర్తిగా పాటిల్ వసంత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు 41 మంది జిల్లా న్యాయమూర్తులు బదిలీ విషయం పాఠకులకు విదితమే. మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం. శ్యాం శ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాసరగడ్డ దీప, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ఎగ్జిక్యూటివ్ కమీటీ సభ్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, సీనియర్ న్యాయవాదులు వట్టికొండ సురేష్ బాబు, పలివెల గణేష్ బాబు, జె.శివరాం ప్రసాద్, అనుబ్రోలు రామ్ ప్రసాద రావు, జీవీకే మనోహర్ రావు, రావి విజయకుమార్, వై. ఉదయ భాస్కరరావు, పట్టుపల్లి నిరంజన్ రావు, భాగం మాధవ రావు, జిల్లా అర్.టి.సి. స్టాండింగ్ కౌన్సిల్ మెండు రాజమల్లు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితా వాని, హరి నారాయణ రెడ్డి, మల్లికార్జున్, న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అద్యక్షులు రామిశెట్టి రమేష్, జిల్లా కోర్టు లీగల్ సర్వీసెస్ సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు.

భర్త, అత్త మామ ప్రతి రోజు వేధిస్తున్నారంటూ

ఎమ్మెల్యే మెచ్చా ముందు కంట తడిపెట్టుకున్న మహిళ

– న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేను వేడుకున్న వివాహిత – తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్‌కు ఆదేశం

దమ్మపేట, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : పర్యటనలో భాగంగా అశ్వారావుపేట(నియోజకవర్గం) ,దమ్మపేట (మండలం), మందలపల్లి గ్రామంలోనీ ప్రకాష్ నగర్ కాలనీలో జరుగుతున్న శుభకార్యానికి హాజరవడానికి వెళ్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారినీ అదే కాలనీకు చెందిన ఓ వివాహిత ఎర్రటి ఎండలో చంటి బిడ్డను ఎత్తుకొని రోడ్డుపై నిల్చుంది. మహిళను గమనించిన ఎమ్మెల్యే గారు కారు అపి ఎర్రటి ఎండలో చంటి బిడ్డను ఎత్తుకుని ఎందుకు నిల్చున్నారు అనీ ప్రశ్నించగా.. కంట తడి పెట్టుకుంటు ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భర్త మరియు అత్తమామ ఇంట్లో నుండి నెట్టి వేసి రోజు మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని, మీరు ఈ కాలనీకి వస్తున్నారని తెలిసి తాను పడుతున్న ఇబ్బందిని బాధను తమతో చెప్పుకోవడానికి ఇక్కడ ఉన్ననని అనడంతో వెంటనే చెల్లించిపోయిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారు అక్కడే ఉన్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ గారికి బాధిత మహిళ సమస్యను వెంటనే తెలుసుకొని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. దీంతో మహిళ ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు.

ఘనంగా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే ముర్ల యర్రయ్యరెడ్డి 25వ వర్దంతి సభ

భద్రాచలం, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : రెండు పర్యాయాలు ముర్ల యర్రయ్యరెడ్డి ఎం ఎల్ ఏ గ ఉండి ఈ ప్రాంత ప్రజా సమస్యలపైన రాజీలేని పోరాటాలుచేశారు అని సభలో పాల్గొన్న ప్రముఖులు అన్నారు . ముఖ్యంగా ఆదిమ జాతులకు ప్రాంతీయ స్వపరిపాలన కావలని నినదించి , పోరాడిన మొదటి ఆదివాసి ఉద్యమ నాయకులు అని అన్నారు . నిబద్ధతకలిగిన రాజకీయనాయకుడని బడుగు , బలహీన వర్గాల తరపున నిరంతరం పోరాడారు అన్నారు .అనేక భూపోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూములు ఇప్పించిన వక్తి , భద్రాచలం నియోజక వర్గ అభివృద్ధిలో తన పాత్ర ఎనలేనిదన్నారు . నిజాయతీగా , నిస్వార్థంగా చివరి శ్వాస వరకు జీవించారు అన్నారు . శాసనసభలో ప్రజా సమస్యలపైన తమదైన శైలిలో వినిపించి పరిష్కరించారు . వారి జీవితం ఒకస్ఫూర్తిని నినింపిందన్నారు . ఈ రోజు వారు మనముందు లేకపోవటం ఎన్నో ప్రజా పోరాటాలకు తీవ్రమైన లోటు అన్నారు . వారి స్పూర్తితో మరిన్ని బలమైన రాజిలేని పోరాటాలు నిర్వహించటమే వారికి నిజమైన నివాళి అన్నారు . వారి స్మారక విగ్రహాన్ని భద్రాచలంలో నిర్మించాలని తీర్మానించారు . ఈ కార్యక్రమానికి ముర్ల రమేష్ అధ్యక్షత నిర్వహించగా ... ఈ కార్యక్రమంలో తిప్పని సిద్దులు , పాకాల దుర్గా ప్రసాద్ , సింగ్ నరసింహారావు , మచ్చా వెంకటేశ్వర్లు , బండారు తిలక్ , ఎస్ కే అజీమ్ ,వాళ్ళ రంగారెడ్డి , కెచ్చెల దేవి , కోట దేవదానం ,చిచ్చడి శ్రీరామమూర్తి , పూనెం వీరభద్రం , దాసరి శేఖర్ , సునీల్ , ముద్దా పిచ్చయ్య , గాదె మాధవరెడ్డి , రవి కుమార్ , నెహ్రు పూనెం కృష్ణ , తాళ్లపూడి రాము , రామిరెడ్డి , కొమ్మిరెడ్డి , వీసాల క్రిష్ణయ్య , శ్రీనివాసరావు పాల్గొన్నారు .

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారుగూడెంనకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల పురస్కారం

తల్లాడ, ఏప్రిల్ 26 (మనం న్యూస్): తల్లాడ మండల పరిధిలో అన్నారు గూడెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు2022-2023 విద్యా సంవత్సరం నకు సంబధించి జిల్లా స్థాయి స్వచ్ఛ అవార్డ్ లభించింది. ఈ స్వచ్ఛ అవార్డ్ ను ఖమ్మం జిల్లా విద్యశాఖాధికారి సోమ శేఖర్ శర్మ పాటశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పురస్కారం అందించారు. జిల్లా స్థాయి స్వచ్ఛ పురస్కారం అందుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారుగూడెంప్రధానోపాధ్యయులు, ఉపాధ్యా యులు, పాటశాల సిబ్బందిని , జిల్లా విద్యాశాఖాధికారి సోమశఖర్ శర్మ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయి స్వచ్ఛ పురస్కారం అందుకున్న పాటశాల సిబ్బందిని తల్లాడ మండల పరషత్ అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాస రావు , గ్రామ పంచాయతీ సర్పంచ్ మారెళ్ల మమత, మండల విద్యాశాఖాధికారి దామోదర ప్రసాద్ , ఎంపీటీసీ గోవిందు విజయమ్మ , పంచాయతీ కార్యదర్శి వేణు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయి స్వచ్ఛ పురస్కారం అందుకున్న ఏనిమిది పాటశాల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారుగూడెం ఉండటంపట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ వినీత్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26 (మనం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బుధవారం నూతనంగా బాధ్యతలు తీసుకున్న పాటిల్ వసంత్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండేంట్ ఆఫ్ పోలీస్ వినీత్ గంగన్న పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

జన తెలంగాణ యూత్ సభ్యులకు క్రీడా సామాగ్రి పంపిణి చేసిన ఏసిటీ బానుచందర్

ఖమ్మం టౌన్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : జన తెలంగాణ యూత్ క్లబ్ సభ్యులకు బుధవారం ఎన్వైకే కార్యాలయం లో జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఎన్వైకే అకౌంట్స్ ఆఫీసర్ కమర్తపు భాను చందర్ క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో మక్కువ పెంచుకుని రాణించాలని ఆయన యువజన సంఘ సభ్యులకు తెలిపారు. ఎన్వైకే కార్యక్రమాలలో మరియు శిక్షణా కార్యక్రమం లలో యువజన సంఘం సభ్యులు చురుకుగా పాల్గొని అవగాహణ పెంపొందించుకుని ఉత్తమ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యువనజ సంఘాల సమితి రాష్ట్ర నాయకులు జక్కుల వెంకటరమణ, జన తెలంగాణ యూత్ క్లబ్ అధ్యక్షులు కందుకూరి మహేష్, ట్రెజరర్ మొఘపోతుల హర్ష వర్ధన్, యూత్ సలహాదారులు కంబాల శ్రీనివాసరావు, ఎన్వైకే వాలంటీర్లు నరేష్, షారుఖ్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

కారేపల్లి రూరల్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి మండలంలో నష్టపోయిన పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని పోలంపల్లి, కోటిలింగాల ప్రాంతాలలో యాసంగి వరి పంట అధికంగా వేయడంతొ ఆయా ప్రాంతాలలొ పరిశీలించి పంట నష్టాన్ని అంచన వేశామన్నారు. మండలంలొ ప్రాథమికంగా సుమారు 150 ఎకరాల వరి, 100 ఎకరాలలొ మొక్కజొన్న పంటనష్టం జరిగినట్లు అంచనా వేశామన్నారు. నివేదికను జిల్లా అధికారులకు పంపిచడం జరుతుందని రైతులు అధైర్యపడవద్దన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రమీల, సర్పంచ్ సక్రు, గ్రామస్థులు భద్రునాయక్, మునిరామ్ తదితరులు పాల్గొన్నారు.

బాలికి బిఎస్పీ నాయకుల నివాళి

కారేపల్లి రూరల్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మండల పరిధిలోని వెంకట్యాతండా గ్రామానికి చెందిన గుగులోత్ బాలి(90) అనారోగ్యంతొ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న బిఎస్పీ నాయకులు బుధవారం బాలి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుమారులు జామ్లా, మంగ్యా, సోమ్లాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలొ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ బాణోత్ రాంబాబు నాయక్, స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్, మహిళా అధ్యక్షురాలు బాణోత్ రజని, వైరా మండల ఇంచార్జ్ మాదుగుల శరత్, కోణిజర్ల మండల ఇంచార్జ్ కంకణాల శ్రీనాధ్ ఉన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

– పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : బుధవారం పాల్వంచ లోని పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణం నందు గల ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 6వ జిల్లా మహాసభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా,పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు,గ్రామాలలో ఆపదలో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేసి ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు,ప్రాణాలు కాపాడడానికి ప్రథమ చికిత్స ముఖ్యమని గ్రామీణ వైద్యులు పేదలకు గ్రామాలలో నిత్యం అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యాలను ప్రాణాలు కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు,గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తరపున శిక్షణ అందించి వారి సేవలను మెరుగుపరుస్తామన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ గారి వెంట గ్రామీణ వైద్యులు నడవాలన్నారు గ్రామీణ వైద్యులకు అండగా ఉంటానన్నారు,మీ సమస్యలను సీఎం కేసీఆర్ గారు మంత్రి కేటీఆర్ గార్ల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని తన సహాయ సహకారాలు అన్ని విధాలుగా ఉంటానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

మధిర గడ్డ భట్టి అడ్డా

– మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందింది మల్లు భట్టి విక్రమార్క వల్లే

– భట్టి గారు శంకుస్థాపన చేసిన పనులకు రంగులు వేసి ప్రారంభిస్తున్నావ్ నువ్వా భట్టి విక్రమార్క గురించి మాట్లాడేది

– సూరంసెట్టి కిషోర్

మధిర, ఏప్రిల్ 26 (మనం న్యూస్): కమలరాజు నీ స్థాయిని మించి మాట్లాడుతున్నావ్ అంటూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ...అయ్యా కమల్ రాజ్ మధిర నియోజకవర్గం ప్రజలు మూడుసార్లు చీకొట్టి ఓడించిన నీకు ఇంకా బుద్ధి రాలేదు. భట్టి విక్రమార్క ని విమర్శించే స్థాయి వాడివా నువ్వు, చీఫ్ విప్ గా ఉన్నప్పుడు పర్యాటక రంగంలో అక్రమాలు జరిగాయిఅంటున్నావు ఇంతకాలం ఎక్కడ పడుకున్నావు నువ్వు, నీకు ఇప్పుడు గుర్తొచ్చిందా అక్రమాల గురించి.. అంటే మీరు చేసిన అక్రమాలు ఎక్కడ బయటపడతాయి అని భట్టి మీద నిందలు వేస్తున్నావు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి సినీ నటులు చిరంజీవి తో మాట్లాడి మధిర పట్టణానికి ట్యాంకుబండ్ మంజూరు చేయించింది మల్లు భట్టి విక్రమార్క ఇది వాస్తవం కాదా.. నీకు దమ్ము ధైర్యం ఉంటే అక్రమాలు నిరూపించు అంతేగాని కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం కడుక్కోవద్దు.. దళిత బంధు చింతకాని, రొంపిమల్ల గ్రామాల్లో ఇచ్చిన లబ్ధిదారుల్లో టిఆర్ఎస్ పార్టీ, టిడిపి, సీపీఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఉన్నారు మీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో పారదర్శకంగా దళిత బంధు పథకం మంజూరు చేసారా.. భట్టి విక్రమార్క అందరికీ పారదర్శకంగా ఇచ్చారు. భట్టి విక్రమార్క వచ్చిన తర్వాత మధిర నియోజకవర్గ అభివృద్ధి జరిగింది. రైతులు నీళ్లు లేక అల్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జాలిమూడి ప్రాజెక్టు మంజూరు చేయించి దాని నిర్మాణం చేపట్టింది మల్లు భట్టి విక్రమార్క, నీకు ఇంత కాలానికి దానిమీద అక్రమాలు జరిగాయని గుర్తొచ్చిందా.. అక్రమాలు నిరూపించే దమ్ము నికుందా.. నీ ముఖ్యమంత్రి, నీ మునిసిపల్ శాఖ మంత్రి నోటి నుండి మధిర నియోజకవర్గం పేరు వినపడుతుందంటే నీకు అర్థం అయి ఉండాలి మధిర నియోజకవర్గం కోసం భట్టి విక్రమార్క ఎలా పోరాడుతున్నారు అని ..పది సంవత్సరాల్లో భట్టి పని చేయలేదు అంటున్నావు.. భట్టి శంకుస్థాపన చేసిన పనులకు రంగులు వేసి ప్రారంభిస్తున్నావ్ నువ్వా భట్టి విక్రమార్క గురించి మాట్లాడేది.. రాష్ట్రాన్ని,దేశాన్ని దోచుకుతింటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన పోరాటం చేస్తున్నారు, మీ లాగా ఇళ్లలో పడుకొని,ఏసీ రూంలో కూర్చొని ప్రెస్ మీట్లు పెట్టటం లేదు. నిరంతరం ప్రజల్లో తిరుగుతూ జనాలో కలిసిపోయి రాష్ట్రాన్ని దోచుకు తింటున్న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పైన పోరాటం చేస్తున్నారు. ఆనాడు ఎలా అయితే కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వాళ్లపై పోరాటం చేసి స్వాతంత్రం తీసుకువచ్చిందో అలానే రాష్ట్రాన్ని,దేశాన్ని దోచుకుతింటున్న ప్రభుత్వాల నుంచి ప్రజలని విముక్తి చేయటం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది...మీ ముఖ్యమంత్రి పంటనష్టం చెలిస్తాం అని చెప్పి 2 నెలలు అవుతున్న ఇప్పటివరకు అతి గతి లేదు రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు, మీ ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పి ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ చేయలేదు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తాం అని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదు.మధిర నియోజకవర్గం అభివృద్ధి జరిగింది భట్టి ద్వారానే అది ప్రజలకు తెలుసు.. అందుకే ప్రజలు నిన్ను ఛి కొడుతున్నారు ఇకనైనా తెలుసుకో అని అన్నారు. ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు ,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కోసం ప్రతిపాదనలు

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26 (మనం ప్రతినిధి) : నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కోసం ప్రతిపాదనలు పంప నున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుదవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈవిఎం తనిఖీలు కోసం కార్యాచరణ సిద్ధం చేయాలని ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారిని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి స్థాయి మాస్టర్ ట్రైనర్ల జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. గతంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు పేర్కొన్న అంశాలపై ఓటరు తొలగింపు, మార్పులు, చేర్పులు ధృవీకరణ మరియు అనుబంధ పత్రాలు 1,2,3,4 రూపొందించాలని చెప్పారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలను నిర్వహించాలని చెప్పారు. క్లెయిమ్లు మరియు అభ్యంతరాలను అందచేయాలని చెప్పారు. ఫారం 6,7,8 లను విచారణ నిర్వహించి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ఏప్రిల్ 1ని అర్హత తేదీగా సప్లిమెంటరీ ఎలక్టోరల్ రోల్ సిద్ధం చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలని చెప్పారు. తక్కువ ఓటింగ్ జరిగిన నియోజకవర్గ కేంద్రాలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు స్వీప్ కార్యకలాపాలు చేపట్టాలని చెప్పారు. సోషల్ మీడియాను పర్యవేక్షించడానికి సిబ్బందిని నియమించాలని చెప్పారు. ఆరుగురి కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న ఇళ్లను పరిశీలించి ధృవీకరణ అందచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవీక్షకులు సురేష్ కుమార్, సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

అబ్బుగూడెం బీట్‌ను పరిశీలించిన పీసీసీఎఫ్ (కాంపా) లోకేష్ జయశ్వల్

Latitude: 17.409975
Longitude: 80.726645

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మండల పరిధిలోని అబ్బుగూడెం ఫారెస్ట్ బీట్ పరిధిలో దామచర్ల, మర్రిగూడెం, రామచంద్రపురం ప్లాంటేషన్ బీట్లల్లో జరిగిన నర్సరీ పనులను బుధవారం పీసీసీఎఫ్ (కాంపా) లోకేష్ జయశ్వల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అబ్బుగూడెం బీట్ లో నర్సరీ,ప్లాంటేషన్, చెరువు కుంటలు పనులను చూసి, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిసిఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ రంజిత్ నాయక్, ఎఫ్డిఓ అప్పయ్య, ఎఫ్ ఆర్ వో ఉమా, డిఆర్ఓ రామకృష్ణ,బాలాజీ, సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు, సిబ్బందిపాల్గొన్నారు.

యంయస్‌పి ఆధ్వర్యంలో మిషన్ 50

– యం యస్ పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ

కల్లూరు, ఏప్రిల్ 26 (మనం న్యూస్): మండలంలోని 31 గ్రామపంచాయతీల్లో 50 రోజుల్లో 100 గ్రామ కమిటీలు పూర్తిచేయాలని గురువారం మండలంలో ఎం ఎస్ పి మండల ఇన్చార్జి నల్లగట్ల కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు ఎమ్మార్పీఎస్ నాయకులను యం యస్ పి నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, అనుబంధ సంఘాలు గ్రామ కమిటీల నిర్మాణాని పల్లెలకు పోదాం పదండి కార్యక్రమం ద్వారా యం యస్ పి వ్యవస్థాపకులు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మిషన్ 50 ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. తిరుపతిలో జాతీయ కమిటీ స్థాయిలో నిర్మాణం చేసి మాదిగ ,మాదిగ ఉప కులాలను, అణగారిని వర్గాలను రాజకీయ శక్తివంతులుగా మార్చి రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణ, రాజ్యాధికారం లక్ష్యంగా కార్యచరణ ఉంటుందని ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు వెళ్లాలని తెలిపారు. అందుకోసం ప్రతి గ్రామంలో రాజకీయ చైతన్యవంతులుగా తీర్చిదిద్ది భవిష్యత్తు రాజ్యాధికార సాధనకు సిద్ధం చేయాలని అన్నారు. వితంతువులు, వృద్ధులు, వికలాంగులు ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ విద్యార్థి సంఘాలను కులాలకు, మతాలకు అతీతంగా అందర్నీ ఐక్యం చేసి సంఘటితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెపోగు సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు చాట్ల రంజిత్, పుల్లారావు, కృష్ణ, రామకృష్ణ, నవీన్, రాము ,నెంబర్ వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ముదిగొండ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబుపై చర్యలు తీసుకోవాలి

– సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :ముదిగొండ మండల వెలుగు ఏపీఎం పై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుల దురహంకారంతో ఊగిపోవడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిరచారు. వెంటనే పోలీసులు రమేష్ పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు గత పది ఏండ్లుగా మండలంలో మంచి సర్వీస్ అందిస్తున్నారని కేవలం దళితుడు కావడం వలన సాక్షాత్తు పోలీసుల ముందే ఏపీఎంను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు బట్టలూడదీసి కొడతామని బూతు పురాణాన్ని ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. మండల పోలీస్ అధికారి ముందే ప్రభుత్వ అధికారిని బట్టలు ఊడదీసి కొడతాను అనటం దారుణం సంఘటన అని అన్నారు. ఏపీఎంకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి, వాటిని పరిష్కారించాలి కానీ ఇలా కులాల పేరుతో అధికారులను దుర్భాషలాడటం, దూషించడం మంచిది కాదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులను, జిల్లా అధికారులను తన ప్రకటనలో కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర నియోజక వర్గ ఇన్చార్జ్ పాలడుగు భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్.ప్రకాష్, టి.యస్.కళ్యాణ్ పాల్గొన్నారు.

సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఖమ్మం, ఏప్రిల్ 26 (మనం బ్యూరో) : ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తూ, సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఎఫ్ ఎల్ సి, ఓటర్ జాబితాలో పిఈటీ తోలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనాలో 3 రోజుల్లో పంపాలని తెలిపారు. జూన్ మాసంలో ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్.ఎల్.సి. నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సి. పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి. నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతి పై జిల్లాల వారీగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినట్స్ ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అనుమానాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికోట్టె విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందాలను నియమించాలని అన్నారు. గరుడ యాప్ లో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈ.ఆర్.ఓ. లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.6 లక్షల ఇండ్లలో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరో సారి తనిఖీ చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేశారు. ప్రతి శనివారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటరు జాబితా లో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలు వివరించాలని తెలిపారు. తోలగించినందున ఓట్లను మరో సారి పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దశరథం, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన సండ్ర

కల్లూరు, ఏప్రిల్ 26 (మనం న్యూస్): మేజర్ గ్రామ పంచాయితీలో అంబేద్కర్ నగర్, విద్యానగర్ కుచెందిన బీరవల్లి వెంకటమ్మ , వేము వరమ్మ ఏన్కూరు సమీపంలో హెచ్ పీ పెట్రోల్ బంక్ వద్ద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి హైదరాబాద్ కు వెళ్లే కారు కూలీలా ఆటోను ఢీ కొట్టిన ఘటనలో మృతి చెందగా మిగతా 11మంది క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ దావఖానా లో చికిత్స నిమిత్తం చేర్పించడం జరిగింది. హాస్పిటల్లో ఉన్న క్షతగాత్రులను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించడం జరిగింది. వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితిని అడుగి తెలుసుకున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న ఎంపిపి బీరవల్లి రఘుని క్షతగాత్రులకు సహాయంగా అందుబాటులో ఉంటూ ఆరోగ్య పరిస్థితి సమీక్షించమని తెలిపారు.జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ వైద్యాధికారులకు చరవాణి ద్వారా మెరుగైన వైద్యం వారికి అందించాలని సూచించారు.దురదృష్ట వశాత్తు మరణించిన ఇద్దరి పార్థివ దేహాలను సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. క్షతగాత్రులను మండల జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చందర్రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మేకల కృష్ణ కాశిమళ్ల పురుషోత్తం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, న్యాయవాది పప్పుల రత్నాకర్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బి. వి, తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ వి. గిరిప్రసాద్‌కు సన్మానం

సత్తుపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్తుపల్లి నందు కళాశాల ప్రధానాచార్యులు పానెం రామచంద్రరావు అధ్యక్షతన ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విస్తృతపన్యాసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా డా. వి. గిరిప్రసాద్, సహాయాచార్యులు, యూనివర్సిటీ పి. జి. కళాశాల, ఖమ్మం విచ్చేశారు. 'కండీషనల్స్' మరియు 'టీమ్ వర్క్' అనే అంశాల మీద విద్యార్థులకు విస్తృతపన్యాసం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డి. బంగారి, రాంబాబు, శ్రీ మంచ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టిబితో బాధపడుతూ యువకుని బలవన్మరణం

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 26 (మనం ప్రతినిధి) : టిబి తో బాధపడుతూ యువకుడు బలవన్మరణం చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, బేతాళ పాడు గ్రామ శివారు పంతులు తండా కు చెందిన గుగులోతు రమేష్ తండ్రి పేరు లక్ష్మ గత కొంతకాలం నుండి టీబీ జబ్బుతో బాధపడుతున్నాడని అయితే కుటుంబ సభ్యులు పలుమార్లు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించినా కూడా ఎంతకు తగ్గకపోవడంతో తన ఆరోగ్యం గురించి జబ్బు గురించి తీవ్ర మనవేదన చెంది బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో చేనుకు వెళ్ళొస్తానని చెప్పి వెళ్లిన తన కుమారుడు చేను వద్ద గల చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాడని మన కొడుకు రమేష్ మరణం పై ఎలాంటి అనుమానం లేదని మృతుడి తల్లి గుగులోతు రుక్కి ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు హెడ్ కానిస్టేబుల్ శివాజీ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శ పాఠశాలకు స్వచ్ఛ పురస్కారం

కారేపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : కారేపల్లి ఆదర్శ పాఠశాల జిల్లా స్వచ్ఛ విద్యాలయం పురస్కారం అందుకుంది. బుధవారం పాఠశాల పిన్సిపాల్ ఎండి అక్తర్ డిఈవో యాదయ్య చేతుల మీదుగా 2021-22 సంవత్సరానికి స్వచ్ఛవిదాలయ పురస్కారాన్ని అందుకున్నారు. పాఠశాలలొ విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, తరగతుల వారీగా, అసెంబ్లీలొ స్వచ్ఛతపై నమూనా కార్యక్రమాలు చేపట్టడం, చేతులు శుభ్రం చేసుకునే పద్ధతులను అమలు చేసే విధానాన్ని తెలియచేడం లాంటి కార్యక్రమాలు చేపట్టినందుకు గాను పాఠశాలకు ఈ పురస్కారం లభించినట్లు ప్రిన్సిపాల్ అక్తర్ తెలిపారు.

పెళ్లిరోజు సందర్భంగా ఆదరణ ఫౌండేషన్‌లో అన్నదానం

మధిర, ఏప్రిల్ 26 (మనం న్యూస్): మధిర పట్టణంలో ఆదరణ ఫౌండేషన్ లో వృద్ధులకు వికలాంగులకు అనాధలకు మిడ్ స్ట్రీట్ బేకరీ యజమాని అబ్దుల్ హనీఫ్ పెళ్లి రోజు సందర్భంగా స్వీట్లు పండ్లు మరియు అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హారిని మాట్లాడుతూ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మధిర స్విమ్మర్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కోశాధికారి ముఖ్య హనుమ, ప్రచార కార్యదర్శి చుక్క రాంబాబు, కార్యవర్గ సభ్యులు శీలం శ్రీనివాసరెడ్డి, మాచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

సిపిఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 26 (మనం న్యూస్): సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించ బడుతుందని మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం స్వర్గీయ కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మధిర నియోజకవర్గ ఇన్చార్జి కామ్రేడ్ పాలడుగు భాస్కర్, పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చింతలచెరువు కోటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు శుక్రవారం ఉదయం 11 గంటలకు సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

కుట్టు మిషిన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సబ్ ఇన్స్పెక్టర్ షాహీన

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : అన్నపురెడ్డిపల్లి మండలం కేంద్ర పరిధిలోని మర్రిగుడెం గ్రామ పంచాయితీ పరిధిలో గల బుచ్చన్నగూడెం గ్రామంలో బుధవారం వనవాసి కళ్యాణ పరిషత్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషిన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ షేక్ షాహీన విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ వల్ల అనేక మంది పేద మహిళలకు,ఒంటరి మహిళలకు జీవన ఉపాధి కలుగుతుందని,అదే విధంగా ఆర్థిక భరోసా కలిగిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐలూరి కృష్ణారెడ్డి,డాక్టర్ మొకాల వెంకటేశ్వరావు,వనవాసి కళ్యాణ పరిషత్ మండల కో ఆర్డినేటర్ మడివి వెంకటేశ్వరావు, బుచ్చన్నగూడెం గ్రామ కో ఆర్డినేటర్ మెచ్చు నిలవేణి, బుచ్చన్నగూడెం గ్రామస్తులు తాటి నాగులు,తాటి సూర్యం, మెచ్చు సురేష్,సవలం కృష్ణ, కొండ్రు రత్నంబాబు, యువకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టానికి సంకెళ్లు వేసి సమాచారం అడిగిన వారికి ఇవ్వని ప్రభుత్వ అధికార యంత్రాంగం

– సమాచార హక్కుల ప్రకారం దరఖాస్తుదారునికి 30 రోజులలోపు సమాధానం ఇవ్వాలి అనే నిబంధనను తుంగలో తొక్కుతున్న అధికార యంత్రాంగం.

– ప్రభుత్వ అధికారులే చట్టాన్ని అవగాహన చేస్తే దాన్ని కాపాడేది ఎవరని ప్రశ్నిస్తున్న హ్యూమన్ రైట్స్ ఇల్లందు మండల అధ్యక్షులు కొడుకు రాంబాబు.

ఇల్లందు, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని పలు గ్రామ పంచాయతీలలో జరుగుతున్న అక్రమల పనితిరుపై సమాచార హక్కు చట్టం ద్వారా పలుమార్లు దరఖాస్తు చేసిన దరఖాస్తు దారుల పట్ల దొందా వైఖరి ప్రదర్శిస్తున్న పంచాయతీ కార్యదర్శులు పైన చర్యలు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని కోరనున్నట్లు...సమాచార హక్కు చట్టం ఆర్టిఐ అధ్యక్షులు భూక్యా రామ్ నాయక్.. . తెలిపారు దరఖాస్తు దారులు (అడిగిన) సమాచారం ఇవ్వకుండా నెలలు సంవత్సరాలు కాలయాపన చేస్తున్నారు, ప్రతి పౌరుడు తమకు కావలసిన సమాచారాన్ని పొందే విధంగా ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 చట్టాన్ని తీసుకురావడం జరిగింది, ఈ చట్టం వలన ప్రజలకు పౌరులకు ఎంతో మేలు జరుగుతుంది. అనుకుంటే అది పొరపాటే, ఆ చట్టాన్ని అధికారులే తుంగలో తొక్కేస్తున్నారు, ప్రభుత్వ కార్యాలయాల్లో పి.ఐ.ఓ. సమాచార అధికారి అని గోడలపై పెద్దగా బోర్డు పెట్టడం తప్ప అక్కడ ఎలాంటి సమాచారం ఇవ్వబడద ని అర్థం తెలియక సమాచారం అడుగుతున్నామని ప్రజలు, పౌరులు వాపోతున్నారు, రేపల్లె వాడ గ్రామపంచాయతీ, సల్ల సముద్రం , ఒడ్డుగూడెం, సీ.ఎ.స్పీ. గ్రామపంచాయతీ, ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం, ఫారెస్ట్ కార్యాలయలలో ఈ తేదీలలో 3/1/2023, 25/2/2023, 20/10/2021, 20/12/2021, సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్న ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారుల పనితీరు , ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకొని 30 రోజులలో సమాచారం ఇవ్వని ఎడల, ఫస్ట్ ఆపిలేట్ అధికారి,సెకండ్ ఆపిలేట్ అధికారికి దరఖాస్తు చేస్తే 60 రోజులలో సమాచారం మీకు అందుతుంది అనడమే తప్ప ఆచరణ లేకుండా పోతుంది, సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు సమాధానం ఇవ్వకపోగా తప్పుడు సమాచారం ఇస్తున్నారనే ఆరోపణలు అనేకం, డి.పి.ఓ. జిల్లా పంచాయతీ అధికారి సమాచారం కోసం ఏ ఏ పంచాయతీలలో దరఖాస్తు చేశారో వాళ్లకుసమాచారంఇవ్వవలసిందిగా 16/2/2023, నా ఇల్లందు మండల పరిషత్ అధికారి కి సంబంధిత కార్యదర్శులకు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపించిన నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారు, దరఖాస్తుదారునికి సమాధానం ఇవ్వట్లేదంటే విధుల్లో ఎంత అలసత్వం, సమాచార హక్కు చట్ట ప్రకారం దరఖాస్తు దారునికి నెలలోపు సమాధానం ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ ఇవ్వట్లేదు అంటే అవినీతి ఎంతగా పేరుకపోయిందో, ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం లెక్కచేసే పరిస్థితుల్లో మండల పరిషత్ అధికారులు కానీ కార్యదర్శులు లేరనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది, చట్టపరంగా అడిగిన ప్రశ్నలకు చట్టపరంగా సమాధానం ఇవ్వటానికి అధికారులకు ఎందుకంతఇబ్బంది,అభ్యంతరాలు, అర్థం కావట్లేదు పంచాయతీలలో రిజిస్టర్స్, ఫైల్, ఎంబీ రిజిస్టర్స్, తనిఖీలు చెయ్యకపోవడమే కారణం అంటున్నారు, పంచాయతీ ఏర్పాటు నుండి నేటి వరకు కేంద్రం నుండి వచ్చిన నిధులు రాష్ట్రం నుండి వచ్చిన నిధులు గ్రామసభ పెట్టి ఆ నిధులను ఎక్కడెక్కడ ఉపయోగించారోప్రజలకుతెలియపరచాలంటున్నారు, పంచాయతీలలో పనులు చేసిన చేయకపోయినా బిల్లులు చేసుకుంటున్నారనే ఆరోపణలు వాస్తవమని అందుకే ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని అంటున్నారు, సమాచార హక్కు చట్టం ద్వారా ఇబ్బంది పడుతున్న దరఖాస్తుదారులు కోర్టును ఆశ్రయించేందుకు వెళ్లనున్నట్లు అయన తెలిపారు.

నిరుపేద బాలికలకు డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కులు అందజేత

PHILADELPHIA TELANGANA ASSOCIATION

ఖమ్మం, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :

మెడిసిన్ చదువుతున్న ఇద్దరు నిరుపేద బాలికలకు డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్షా యాభై వేల రూపాయల కళాశాల ఫీజుకు సంబంధించి చెక్కును జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వారి సంబంధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ చలిమేడా ఆనందరావు మెడికల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి. సౌజన్యకు ఫిలిడేల్ఫియా తెలుగు అసోషియేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సంయుక్తంగా లక్ష రూపాయలను ఆమె చదివిన ఖమ్మం, అంబేద్కర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ద్వారా, నార్కెట్ పల్లి కిమ్స్ లో చదువుచున్న శ్రీ విద్య కు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా 50 వేల రూపాయలను ఆమె తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, ప్రతినిధులు బోనాల రామకృష్ణ , పసుమర్తి రంగారావు, బండి నాగేశ్వరరావు, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

విజయవంతంగా ముగిసిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా ఆరో మహాసభ

– ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

– గ్రామీణ వైద్యులు సహాయక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ఇల్లందు, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆరవ వార్షికోత్సవం బుధవారం పాల్వంచ జగన్నాధపురం పెద్దమ్మ గుడి దగ్గర ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వార్షికోత్సవ మహాసభ ఉభయ జిల్లాల గ్రామీణ వైద్యులందరూ ఈ మహాసభకు హాజరైనారు . ఈ కార్యక్రమం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి.వి.ఆర్. అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కమ్మం జిల్లా అధ్యక్షులు బివిఆర్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామీణ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు. పినపాక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు . ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం రాష్ట్ర నాయకులు అతిరథ మహారథులు ఖమ్మం జిల్లా కొత్తగూడెం జిల్లా ప్రముఖ డాక్టర్లు హాస్పిటల్స్ మేనేజ్మెంట్ వారు ఈ మహాసభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిఆర్ మాట్లాడుతూ గత 15 రోజులుగా అవిశ్రాంతంగా ఏర్పాటును నిర్వహించుకుని బుధవారం జిల్లా ఆరో మహాసభ నిర్వహించుకోవడం జరిగిందని ఏర్పాట్లను కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన ఖమ్మం భద్రాది కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ డాక్టర్ లందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేగ కాంతారావు మాట్లాడుతూ అనేక విషయాలు మీరు మాట్లాడతా ఉంటే మీ ఆవేదన మీ ఆందోళన అంత కూడా నాకు అర్థమైంది అదేవిధంగా తప్పకుండా నా ప్రయత్నం ఎక్కడ కూడా 100% ప్రయత్నం అనేది తప్పకుండా చేస్తా నేను తప్పకుండా ప్రభుత్వంలో కీలక బాధ్యతలుగా ఉన్నాను. కాబట్టి తప్పకుండా ఇప్పటికే ఒకసారి సీఎం తో కూడా మీరు మాట్లాడినట్టు మన వాళ్ళు చెప్తా ఉన్నారు అదే విధంగా కేటీఆర్తో సమావేశమైన అంట ఉన్నారు అదే విధంగా హరీష్ రావు తో కూడా మంత్రివర్యులు తో కూడా సమావేశం ఏర్పాటు చేసుకున్న మా సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది గాని మారి తగినటువంటి ఉత్తర్వులు రాలేదని చెప్పేసి మీరందరు కూడా మీ ఆవేదనలో మరి మీ ప్రసంగంలో వక్తలు ప్రసంగించినటువంటి సందర్భంలో చెప్పినటువంటి విషయం కాని వాస్తవంగా గ్రామీణ వైద్యులు వాస్తవానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ఎందుకంటే గ్రామంలో ఏ చిన్న అనారోగ్యానికి గురైన గాని ఈ మొట్టమొదటిసారిగా గుర్తొచ్చేదిగా పక్కన ఎవరైతే డాక్టర్ ఉంటే అందరు కూడా గ్రామీణ వైద్యుల్ని ఆర్ఎంపీ అనేది ఎవరు పిలవరు గా డాక్టర్ మల్లయ్య. పుల్లయ్య. వెంకన్న. ఎవరో ఒకరు ఉన్నారు. ఆయన దగ్గరికి పోదాం అని చెప్పేసి వెంటనే పోతారు. పోయినటువంటి సందర్భంలో మీరు కూడా కార్పొరేట్ హాస్పిటల్ కంటే స్పీడ్ గా మీరు కార్పొరేటర్ హాస్పిటల్ లో కూడా తీసుకుపోయిన తర్వాత డాక్టర్ చూడ్డానికి ఆలస్యమైతది కానీ మీరు తక్షణమే అర్ధరాత్రి డోర్ కొట్టగానే లేసి మీకు తోచినటువంటి సహాయాన్ని వైద్య సహాయాన్ని అందించడంలో మీరందరు కూడా గొప్పగా మీరు సేవలు అందిస్తున్నారు మీ అందరికీ కూడా ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్న అదేవిధంగా 428 429 గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి జీవం ఒకటి దాని తర్వాత ఒక జీవో వచ్చిందని చెప్పేసి ట్రైనింగ్ ఇవ్వమని అన్నారు కానీ నేను వాటిని ఎప్పుడు కూడా చూడలేదు. ఎందుకంటే జనరల్ డిపార్ట్మెంట్స్ మిగతా ఈ అవసరం ఉన్నవారిని చూస్తా ఉంటాం గానీ పెద్దగా ఈ జీవుల గురించి ఎప్పుడు కూడా పట్టించుకోలేదు ఇప్పుడే వెళుతూ నేను ఒకసారి వాటిని కూడా మరి పరిశీలిస్తా వాటిలో ఉన్నటువంటి సారాంశాన్ని కూడా తెలుసుకొని ఈ రెండు మూడు రోజుల్లో నేను మా గౌరవ పురపాలక శాఖ మధ్యలో కే.టి.రామారావు ని అదేవిధంగా మా సీఎం మన సీఎం అయినటువంటి పెద్దలు కేసీఆర్ ని కూడా కలుస్తా ఉన్న కలిసి అటువంటి సమయంలో ఆ సందర్భంలో తప్పకుండా మీకు సంబంధించినటువంటి ఏదైతే మీరు కావాలని చెప్పేసి మీరు కోరుకుంటా ఉన్నారు. ఈ విషయాన్ని తప్పకుండా ముఖ్యమంత్రి వారి దృష్టికి తీసుకుపోయి సానుకూలంగా మరి మీకు తప్పకుండా ఉత్తర్వులు వెలువడే విధంగా నేను తప్పకుండా ప్రయత్నం చేస్తాను అని చెప్పేసి ఈ సందర్భంగా నేను తెలియజేస్తాను ఆత్రుత ఉన్నప్పటికీ కూడా మీ గ్రామీణ స్థాయిలో వాస్తవంగా పనులున్న చెట్టుకే రాళ్లు పడితే అన్నట్టుగా పనిచేసే ఎద్దులే మనం పొడుస్తున్నట్టుగా మీరు ఎన్ని సేవలు అందించిన గాని ఆ గుర్తింపు లేకపోవడంతో మరి ఆ రాళ్ల దెబ్బలు కూడా మీకే తగులుతా ఉండాలి పని చేసినటువంటి వాళ్లకి గ్రామీణ స్థాయి నుండి నేను కూడా వచ్చాను కాబట్టి మీ పాదక శాఖలు నాకు పూర్తిగా తెలుసు మా మిత్రులు కూడా చాలామంది మా గ్రామంలో కూడా చాలామంది ఉన్నారు అట్లనే మా మిత్రులు ఇక్కడ వర్మ ఉండే వర్మ పిఎస్ఏ చైర్మన్ మా పార్టీలో సహకార సంఘం అధ్యక్షులు అట్లనే శ్రీరామ్ మూర్తి ఉన్నారు మరి

ఆయన మా పార్టీ మండల పార్టీలో వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నారు అక్కడ నరసింహారావు ఆయన కూడా వైస్ ప్రెసిడెంట్ మా వాళ్లు చాలామంది ఉన్నారు. మా పార్టీలో పని చేసేటువంటి వాళ్ళు కూడా చాలా మంది ఉన్నారు తప్పకుండా వారు నా కనేక సందర్భాలలో చెప్తా ఉంటారు సమావేశం పెట్టుకుందాం సార్ ఒకసారి సమావేశం పెట్టుకుంటే మా సమస్యలన్నీ కూడా ప్రభుత్వం దూసుకు తీసుకపోయేటువంటి అవకాశం ఉంటుంది అని చెప్పే చాలా మంది చెప్తా ఉంటారు కానీ సమయం రాలే అనుకుంటూ కాలం గడిచిపోతోంది కానీ సమయం రాలే మీ ఆరోవ మహాసభకు నన్ను ఆహ్వానించడం వాస్తవంగా మీరు ధర్నాలు చేసే వాళ్ళు కాదు పెండవులు చేసే వాళ్ళు కాదు తగలబెట్టే వాళ్ళు కాదు ఏదైనా కానీ మీరందరు కూడా వాస్తవంగా సామరస్య పూర్వకంగా ప్రజాస్వామ్యబద్ధంగా మీకు కావాల్సినటువంటి సమస్యల్ని మీరు మరి ప్రభుత్వానికి విన్నవించి తద్వారా మాకు సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పేసి మీరు అడిగేటు వంటి వాళ్ళే తప్ప వేరే విధంగా కాదు కాబట్టి తప్పకుండా మరి చాలామంది నోరు లేనటువంటి వాళ్ళు మీరందరూ అడగలే అడగల్నా వద్ద అడుగుతే ఏమైతదో ముందుకు పోతే ఏంటో వెనక్కి పోతే ఏందో అనే విధంగా మీరందరూ కూడా ఉన్నారు. రావాల్సిందే మీకు నేను సపోర్ట్ చేయవలసిందే అని చెప్పేసి ఒక విషయం ఏమిటంటే అన్న మరి ఈ ఎయిట్ ఇయర్స్ ఈ తొమ్మిదవ సంవత్సరంలో ఎప్పుడైతే ఫ్లీజ్ ఫ్లీజ్ వన్ సెకండ్ ఫ్లీజ్ అయిపోయింది ఫ్లీజ్ మన ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు వచ్చినప్పుడు 8 సంవత్సరాల అయిపోయింది మాట్లాడి మాకు ఈ కార్యక్రమాన్ని సమ పూర్తిగా చేస్తారని మాకు ఇచ్చిన ఈ సమయానికి మీ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

వికలాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలు పరిష్కరించాలి....

– జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 26 (మనం ప్రతినిధి): వికలాంగుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో వికలాంగుల సమస్యలపై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ ఎం డేవిడ్ ల తో కలిసి నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా తొర్రూరు మండలానికి చెందిన మాలి మురళి 2017 2018 సంవత్సరంలలో రెండు సార్లు యాక్సిడెంట్ జరగగా ఎడమ కాలు మోకాలు క్రింది భాగం ఆపరేషన్ చేయగా అది విఫలమైనందున సదరం క్యాంపులో 63% తో రెండు సంవత్సరాలకు గాను సదరం సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని మరల రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకుంటే రిజెక్ట్ చేశారని, తనపై ఆధారపడి భార్య ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారని తను ఉన్న పరిస్థితుల్లో ఏ పని చేయలేక బరువులు మోయలేక శారీరకంగా ఆర్థికంగా చాలా భారంగా ఉందని ఈ యొక్క సర్టిఫికెట్ తనకు ఎంతో అవసరమైనదని సర్టిఫికెట్ రెన్యువల్ చేసి తగు న్యాయం చేయగలరని కోరారు. కురవి మండలం తట్టుపల్లి గ్రామం చంద్యా తండ కు చెందిన టి కృష్ణ ముందుగా నాకు ఉన్న రేషన్ కార్డు రిజెక్ట్ చేశారని కొన్ని రోజుల క్రితం బతుకుతెరువు కోసం హైదరాబాద్ వెళ్ళినందులకు తిరిగి వచ్చాక రేషన్ కోసమని రేషన్ షాప్ వెళ్లగా మా యొక్క కార్డు తిరస్కరణకు గురైందని తెలిపినారు నా యొక్క రేషన్ కార్డును ఇప్పించి న్యాయం చేయగలరని కోరారు. జిల్లా కేంద్రానికి చెందిన జంపాల రాజు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేశానని పై చదువులు చదివేందుకు తనకు నడవడం ఇబ్బందిగా ఉండడం వలన వెహికల్ మంజూరు చేసి ఇవ్వగలరని కోరారు. బయ్యారం మండలం ఇరుసులాపురం గ్రామానికి చెందిన రామగిరి శ్రీను పుట్టుకతోనే రెండు కాళ్లకు పోలియో వచ్చినదని డిగ్రీ చదివి పలు సర్టిఫికెట్ కోర్సులలో నైపుణ్యం ఉన్నదని తన తండ్రి కూడా వికలాంగుడు అని జీవనం గడవడం చాలా కష్టంగా ఉన్నదని ఏదైనా తాత్కాలికంగా ఉపాధి కల్పించి తనను ఆదుకోవాలని కోరారు.ఈరోజు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో (71) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు

రెండో విడత గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

– మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్

కేసముద్రం, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : తాళ్లపూసపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈరోజు గొర్రెల పెంపకం దారులకు గొర్రెల పెంపకంపై గ్రామ సర్పంచి రావుల విజిత రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 51 మంది లబ్ధిదారులకు మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ లబ్ధిదారుని వాటాను ప్రభుత్వానికి చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీని పొందవలసిందిగా పంపిణీకి సంబంధించిన విధి విధానాలపై పెంపకం దారులకు అవగాహన కల్పించినాడు. సర్పంచ్ రావుల విజిత రవిచంద్ర రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ సబ్సిడీని సకాలంలో చెల్లించి రెండో విడత గొర్రెలను పొంది ఆర్థికంగా ముందుకు సాగాలని కోరడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలలో భారతదేశంలోని ఎక్కడలేని విధంగా గొర్రెల పెంపకం దారులైన కురుమ యాదవ కులాలకు మన ప్రభుత్వం తరపున గొర్రెలను సబ్సిడీ రూపంలో ఇవ్వడం చాలా సంతోషకరం కావున దీన్ని పెంపకం దారులు వినియోగించుకొని ఆర్థికంగా ముందుకు పోవాలని కోరుకున్నారు వైస్ ఎంపీపీ ఎంపీటీసీ రావుల నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కావున దీన్ని కురువ యాదవులైన గొర్ల పెంపకం దారుల పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కావున ప్రతి ఒక్క పేదవారికి కష్టపడే వ్యక్తులకు అండగా ఉంటూ పెంపకం దారులకు సబ్సిడీ ఇవ్వడం చాలా సంతోషదాయకమని తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గొర్రెల పెంపకం దారుల సంఘానికి అధ్యక్షునిగా ₹బండి శ్రీనివాస్₹ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి గ్రామ పెద్దలు రావుల రవిచందర్ రెడ్డి.మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదగిరి గౌండ్ల కళ్యాణ్ ఉపాధ్యక్షులు గౌండ్ల రాములు, బండి వెంకన్న,గౌండ్యాల శ్రీను, లక్ష్మయ్య, గంద్రకోటి ఐలు కొండ్యాల ఉప్పలయ్య,కూమారి.గౌండ్ల మల్లేష్,ఐలయ్య,బండి ఉప్పలయ్య సంతోష్, పుణ్యపూర్తి ఐలయ్య బండి ఐలయ్య,మేకల సారయ్య, 51 మంది లబ్ధిదారులు వార్డు మెంబర్స్,గోపాలమిత్ర కందుకూరి ఉప్పలయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

నాట్య కళాకారిణి అర్చనకు సన్మానం

సాంస్కృతిక మహోత్సవం - 2023
భారత తెలుగు సాంస్కృతిక
India Telugu Cultural Society

కురవి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : తెలుగు సాంస్కృతిక మహోత్సవం 2023 సందర్భంగా, ఏబిటీఎస్ సమాఖ్య సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం లో ఏర్పాటు చేసిన వివిధ రంగాలకు చెందిన వారికి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ అంతర్జాతీయ స్థాయి ల లో శాస్త్రీయ నృత్యంలో అద్భుతమైన ప్రతిభ కనపరిచి ఎన్నో రికార్డ్స్ మరియు అవార్డ్స్ సాధించినందుకు గాను తెలంగాణ, కురవి మండల కేంద్రానికి చెందిన నుండి ముంజాల అర్చన కు తెలంగాణ బాల రత్నా అవార్డు తో ఘనంగా సన్మానించడం జరిగింది. మలకజగిరి జడ్జి బూర్గుల మధుసూదన్, బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వాకులాబారణం కృష్ణమోహన్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, బి లక్ష్మికాంతం ఐ ఏ ఎస్, రిటైర్డ్ జె. ఈ. వో తిరుమల తిరుపతి దేవస్థానం, డైవజ్ఞ శర్మ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, డాక్టర్ కె వి కృష్ణకుమారి ప్రముఖ నవల రచయిత, కె సృజన్ మిస్సెస్ యూనివర్స్, వ్యవస్థాపక జాతీయ కార్యదర్శి గణగాళ్ల విజయకుమార్, బి భవ్యరెడ్డి మూవీ అసోసియేట్ వీరంతా కలిసి నాట్య మయూరి అర్చన ను 'తెలంగాణ బాల రత్నా' అవార్డు తో ఘనంగా సత్కారించిడం జరిగింది. బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో జాతీయ స్థాయి లో ఎన్నో అవార్డ్స్ మరియు రికార్డ్స్ సాధించిన అర్చన ను అభినందంచిడం జరిగింది. మొత్తం 16రాష్టాల నుండి వివిధ రంగాలకు చెందిన కళా కారులు పాల్గొని అవార్డ్స్ ఆందుకోవడం జరిగింది.

మనం మహబూబాబాద్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎంపీపీ పద్మా రవి నాయక్

కురవి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : నేడు కురవి మండల కేంద్రంలో సొసైటీ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎంపీపీ పద్మా రవి నాయక్ ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ గోరు రాజన్న కురవి ఎంపీటీసీ చిన్నం భాస్కర్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు ముళ్ళ రమేష్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చి రెడ్డి ఆత్మ మరియు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాలయ్య కురవి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనతం విజయ్ మాజీ సర్పంచ్ తుకారం నాయక్ బి ఆర్ఎస్ మండల నాయకులు బుక్కమటం వీరన్న కురవి గ్రామ బి ఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రచార కార్యదర్శి దడిగల రవి సీనియర్ నాయకులు నాగిరెడ్డి వార్డు సభ్యులు నూతక్కి నరసింహారావు రైతుబంధు అధ్యక్షులు బెడద వీరన్న గీతా కార్మిక సంఘం నాయకులు బండారి రమేష్ మరియు అధికారులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు

ఏప్రిల్ 28 నుండి కార్యదర్శుల నిరవధిక సమ్మెకు సిద్ధం....

– మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కిషన్ నాయక్

గార్ల, ఏప్రిల్ 26 (మనం న్యూస్): ఏప్రిల్ 28 నుండి జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరవధిక సమ్మెను చేపట్టనున్నట్లు గార్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు కిషన్ నాయక్ తెలియజేశారు. బుధవారంనాడు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ స్థానిక ఎంపిపి, ఎంపిడిఒ మరియు ఎస్ఐ లకు ఏప్రిల్ 28 నుండి నిరవధిక సమ్మెలో పాల్గనానున్నట్లు సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం కిషన్ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 12 జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని వివిధ రకాలైన కార్యక్రమాల ద్వారా నిరసన కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంతో ఏప్రిల్ 28 నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీఎస్ సెట్ అర్హత సాధించిన అధ్యాపకులకు సన్మానం

మరిపెడ, ఏప్రిల్ 26 (మనం న్యూస్): మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధిస్తున్న అతిథి అధ్యాపకులు జి. వెంకట్ రెడ్డి, పి.రవి, ఓ.ఉదయ్ కుమార్, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టిఎస్ సెట్(తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్టు)లో అర్హత సాధించినందుకు వారికి కళాశాల ప్రిన్సిపల్ ఆర్.ప్రేమలత తోటి అధ్యాపక బృందం అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల నుండి ముగ్గురు అధ్యాపకులు సెట్ అర్హత సాధించడం సంతోషంగా ఉందన్నారు విద్యార్థులు దీనికి ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. కవిత, ఏ.జానకి రామారావు, టి. వెంకన్న, జి.లక్ష్మణ్,టి.కేదారి, ఎం.వీరన్న, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడ మానుకోవాలి

– ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఏకపక్ష నిర్ణయాలకు కౌన్సిలర్లు అసహనం

మహబూబాబాద్ మున్సిపాలిటీ కి CM కేటాయించిన (SDF) రూ॥ 50 కోట్లు
అభివృద్ధి పనులు – నిధులపై
MLA ఏకపక్ష వైఖరి - వంతపాడుతున్న చైర్‌పర్సన్, అధికారుల తీరును నిరసిస్తూ
BRS - కాంగ్రెస్-CPI-CPM కౌన్సిలర్ల సామూహిక ధర్నా
ప్రతి వార్డుకు రూ॥ 1కోటి కేటాయించాలి.

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మహబూబాబాద్ మున్సిపాలిటీకి కేటాయించిన 50 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధుల కేటాయింపులో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఏకపక్ష వైఖరి ని నిరసిస్తూ మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట అధికార పార్టీ బీఆర్ఎస్, కాంగ్రేస్, సీపీఐ, సిపిఎం పార్టీలకు చెందిన 16 మంది కౌన్సిలర్లు ధర్నా నిర్వహించారు.ఎమ్మెల్యే అప్రజాస్వామి వైఖరిని మార్చ కోవాలని నినాదాల తో కార్యాయలయ ప్రాంతాన్ని హోరెత్తించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ....ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్మన్ , అధికారులు కనీసం స్థానిక కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా వార్డు లలో పర్యటిస్తూ వార్డు కౌన్సిలర్లకు సంబంధం లేని వ్యక్తులతో కలిసి పర్యటిస్తూ తమను అవమానిస్తున్నారని, ఎమ్మెల్యే వైఖరి పై మంత్రి సత్యవతి రాథోడ్ , ఎంపీ కవిత , ఎమ్మెల్సీ రవీందర్ రావు లు తక్షణమే స్పందినాచాలని డిమాండ్ చేసారు.తమ వార్డులలో చేపట్టే పనులను తమను సంప్రదించకుండానే తమ పై ఓటమి చెందిన అభ్యర్థుల కు ప్రాధాన్యతనిస్తూ వారు సూచించిన పనులను చేపడుతూ తమను పట్టించుకోవడం లేదని ప్రతి పక్ష, అధికార పక్ష పార్టీల వార్డు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మంజూరు చేసిన నిధుల పై ఎమ్మెల్యే అజమాయిషి ఏంటని ప్రశ్నించారు. మున్సిపల్ సమావేశంలో తీర్మానం చేసినవిధంగా అన్ని వార్డులకు సమానంగా అబివృద్ధి నిధులు కేటాయించాలని,వెంటనే ప్రతి వార్డు కు కోటి రూపాయల నిధులు మంజూరు చేసి. కౌన్సిలర్లకు పూర్తి స్వేచ్ఛ ను ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన ను ఉధృతం చేస్తామని కౌన్సిలర్లు హెచ్చరించారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

– పిల్లలను ఈతకు వెళ్ళనివ్వద్దు : ఎస్ఐ రాజు

TELANGANA
POL

పెద్దవంగర, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ పిల్లల రాజు అన్నారు. ఎండ వేడి నుంచి సేద తీరడానికి సరదా కోసం తోటి స్నేహితులతో కలిసి సమీపంలోని చెరువులు, కుంటలు, బావుల వద్దకు ఈతకు వెళ్ళకుండా చూసుకోవాలని..ఈత సరదా కోసం వెళ్ళిన పిల్లలకు నీటిలో లోతు తెలియక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని..గతంలో ఈతకు వెళ్లిన విద్యార్థులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని..ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని..ఎండలు విపరీతంగా పెరిగినందున పిల్లలను ఇంటి నుంచి బయటకు పంపించవద్దని..అంతే కాకుండా మైనర్ పిల్లలకు ద్విచక్రవాహనాలు చేతికిచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని..మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యాజమానిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు, పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు పిల్లల మేధాశక్తికి ఉపయోగపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలకు కాలక్షేపం అయ్యేలా చూడాలని ఎస్సై పిల్లల రాజు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి

– తహశీల్దార్ రమేష్ బాబు

పెద్దవంగర, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : భూ సర్వే డిజిటల్ కోసం రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన కందుల బుచ్చన్న కు సంబంధించిన డిఫరెన్షియల్ జీపీఎస్ భూ సర్వే డిజిటల్ యంత్రాన్ని బుధవారం స్థానిక ఎస్సై రాజు తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మార్వో, ఎస్సై, మాట్లాడుతూ..డీజీపీఎస్ సర్వేతో భూములు సులభంగా, వేగంగా కొలువచ్చునని తెలిపారు. కొండలు, దట్టమైన అడవి ప్రాంతాల్లోను అక్షాంశాలు, రేఖాంశాలను పక్కాగా కొలిచి ఇవ్వడానికి ఈ డిజిటల్ సర్వే ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఈ యొక్క సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బోగొజు భద్రయ్య చారి అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, రామ్మూర్తి, లక్ష్మణ్, రాజు, ఓంకార్, వేణు,యాకన్న, దామోదర్, రాజశేఖర్, కందుల సుమాంజలి, మాన్విక్ తేజ్, అద్విత, చంద్రమ్మ, మహేంద్ర, జ్యోతి, మానస, సురేష్, వేణు, కృష్ణ, ప్రవీణ్, అనిల్, సాయి, రాజేష్, ఎల్లయ్య, పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థిని పిల్లి శ్రీ హాస్యకు ఐఎన్‌టిఎస్ఓలో ప్రథమ బహుమతి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : స్థానిక కృష్ణ కాలనీలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని 6వ తరగతి చదువుతున్న పిల్లి శ్రీ హాస్య ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్ లో పరీక్ష ఫిబ్రవరి 2023 లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి పొందగా డిఇఓ రామారావు చేతుల మీదుగా బంగారు పతకం ప్రశంసా పత్రం బహుమతిగా ట్యాబ్ ని ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి మధు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఐ ఎన్ టి ఎస్ ఓ 2023 లో తమ పాఠశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు మొదటి దశలో పాల్గొనగా అందులో 188 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ కు ఎంపిక కాగా గత ఫిబ్రవరి మాసంలో జరిగిన సెకండ్ లెవెల్ లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచగా అందులో పిల్లి శ్రీ హాస్య ప్రథమ బహుమతిగా ట్యాబ్ పొందిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,డిజిఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్ ,జెసి నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్ భార్గవి ,డీన్ లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ ఏవో సుధాకర్ తల్లిదండ్రులు కమల్ కిషోర్ దంపతులు శ్రీ హాస్య డిఈఓ రామారావు సదయ్య పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

మరిపెడ, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మరిపెడ మండలంలోని తండా ధర్మారం గ్రామానికి చెందిన గుగులోతు ధర్మానాయక్(54) గుండెపోటుతో మంగళవారం ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారు. సిద్దిపేట జిల్లా చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యానికి గురి అయ్యి సిద్దిపేటలో గతంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు ఆయనకి మంగళవారం మరల గుండె పోటు రావడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు ఈ మృతి దేహాన్ని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు ,మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న ,గ్రామ సర్పంచ్ గుగులోత్ లక్ష్మి లక్పతి, మాజీ ఎంపీటీసీ గుగులోత్ బాలు నాయక్ సందర్శించి నివాళులర్పించారు.

జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 26 (మనం ప్రతినిధి): జిల్లా నూతన జడ్జిగా పదవి బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ ను బుధవారంనాడు జిల్లా కలెక్టర్ శశాంక ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సతీష్ ఐటీ అండ్ సైబర్ సెల్ మీరు డిపిఓ బాలాజీ రవికుమార్ డి సి ఆర్ బి కార్యాలయం బాలాజీ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర జిల్లా కోర్టు ప్రభుత్వా న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేశబోయిన వెంకటస్వామి, ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

పెద్దవంగర, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : దేశానికి ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ఎంతో గొప్పదని జెడ్పీటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి అన్నారు, బుధవారం రోజున మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ దుంపల జమునతో కలిసి ప్రారంభించిన అనంతరం జడ్పీటిసి మాట్లాడుతూ అందత్వ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఓరుగంటి చిన్నయాకయ్య, పాశం పరశురాములు, నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మరబోయిన రాజు, దుంపల సమ్మయ్య, మేకల శ్రీనివాస్ నీలం సోమయ్య, పంచాయతీ కార్యదర్శి హేమలత, డాక్టర్ ఝాన్సీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి జెడ్పీటిసి ఝాన్సీ రాజీనామా

గార్ల, ఏప్రిల్ 26 (మనం న్యూస్): గార్ల మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన జడ్పీటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు బుధవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక పొంగులేటి కోరంల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని 14 గ్రామాలకు రహదారి లేని రాంపురం బ్రిడ్జి ఈరోజు వరకు కట్టకపోవడం దారుణం అన్నారు బంగారు తెలంగాణ అని చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాజకీయంగా ఖమ్మం జిల్లా రాజకీయ నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అన్నారు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ ను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినందుకు నిరసనగా నాతో పాటు 30 మంది కార్యకర్తలు రాజీనామా చేస్తున్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గుండా వెంకట్ రెడ్డి ఆడపు వెంకటేశ్వర్లు తాళ్లూరు విజయ కుమారి సురేష్ శ్రీను మీరా పటాన్ శంకర్ సరోజ పాల్గొన్నారు.

కూలీలకు ప్రతి రోజు పని కల్పించాలి : ఎంపిడిఓ

పెద్దవంగర, ఏప్రిల్ 26 (మనం న్యూస్) : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ పరికల్పించాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు, బుధవారం రోజున ఇప్పుడు ఈ ఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలందరికీ వందరోజుల పని దినాలను కల్పిస్తూ ఒకరోజు సగటున కూలి 272 రూపాయలు లభించనుందని, వేసవికాలం దృష్ట్యా పలు జాగ్రత్తలు తీసుకుంటూ పని కల్పించాల్సిన బాధ్యత టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, పై ఉన్నదని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఈసీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు యాకయ్య, సుమన్, కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.